జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 1 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## కాళేశ్వరం ప్రాజెక్ట్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎర్రమంజిల్ లోగల జల సౌదాలో ఇరిగేషన్ అండ్ క్యాడ్ డిపార్ట్మెంట్ తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాలేశ్వరం ప్రాజెక్ట్ రివ్యూ మీటింగ్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. రివ్యూ మీటింగ్ పలు విషయాలపై చర్చించిన అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

మిగతా 2 లో...





# నిస్వార్థ సేవకు ఘన సన్మానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,డిప్యూటీ డైరెక్టర్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి కొనేదన శ్రీనివాసరావు (బుల్లెట్ శీనన్న) ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు మరియు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో

మిగతా 2 లో...

## రాహుల్ గాంధీ వ్యాఖ్యాల సిగ్గుచేటు

### రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధంకు ప్రయత్నం చేసిన బిజెపి నాయకులు అరెస్ట్



**బోనకల్,ఆగస్టు 31,(ప్రజా జ్యోతి ):** రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ఖమ్మం బోనకల్ చౌరస్తాలో ఏర్పా టుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, రాహుల్ వ్యాఖ్యలకు

మిగతా 2 లో...

## బిజెపి నాయకులు దిగజారుడు రాజకీయాన్ని మానుకోవాలి

### బిజెపి నాయకుల వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్

- బీహార్ లో రాహుల్ గాంధీ ప్రభంజనం చూసి బిజెపి భయపడుతోంది



**బోనకల్,ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):** బీహార్ లోని ఓటర్ అధికార యాత్ర సందర్భంగా భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీపై బిజెపి చేసిన ఆరోపణలను రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా మరియు సమకాలీనంగా మహిళా నాయకులకు ప్రముఖ స్థానం కల్పించిన పార్టీ అని అన్నారు. సరోజినీ నాయుడు,

మిగతా 2 లో...

## కాళేశ్వరం ప్రాజెక్ట్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిట శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు లను కలిసి నియోజకవర్గ విషయాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమాలకు మీ సహాయ సహకారాలు కావాలని, మీ అందరి ఆశీస్సులు ఉంటేనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పలు విషయాలపై వారితో సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా సహచర శాసనసభ్యులు యశస్విని రెడ్డి, రాందాస్ నాయక్ ఎమ్మెల్యే దంపతులు కలుసుకున్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు



(మొదటి పేజీ తరువాయి...)

నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. నిరసన కార్యక్రమం వద్దకు చేరుకున్న స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు,అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని,ఎన్నికలు సరిగ్గా జరగలేదని అమెరికాలో రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను దెబ్బతీశారని ఆయన ఆరోపించారు.దేశంలో ప్రజలు మద్దతు ఇవ్వకుండా రాహుల్ గాంధీని తిరస్కరిస్తే ఏదో కోల్పోయినట్లు రాహుల్ గాంధీ దేశం పట్ల విష ప్రచారం చేస్తున్నారని సత్యనారాయణ ఘాటుగా స్పందించారు.రాహుల్ గాంధీ తక్షణమే భారతీయులకు క్షమాపణ చెప్పాలని సత్యనారాయణ స్పష్టం చేశారు.భారతదేశం పట్ల రాహుల్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ,నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు,మర్సకట్ల స్వర్ణాకర్, పాపట్ల రమేష్,తాళ్లూరు సురేష్,జంపాల రవి,కాలసాని పరశురాం,మరిదు పరశురాముడు,బంధం నాగేశ్వరావు, దొంతుబోయిన సురేష్, వజ్రాల మల్లాచారి , బెజవాడ నాగ శివాజీ, బోల్లెపోగు నరేష్,తాళ్లూరు కిషోర్,ప్రవీణ్ లు ఉన్నారు.

## బిజెపి నాయకులు దిగజారుడు రాజకీయాన్ని మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ,అంబికా సోని, మీరా కుమార్, సుస్మిత దేవ్, సెల్జా కుమారి, సుప్రియ సులే, దగ్గుబాటి పురందేశ్వరి, కిరణ్ బేడీ వంటి మహిళా నాయకులు పార్టీలో కీలక పాత్రలు పోషించారని గుర్తు చేశారు.బీహార్ దర్భంగాలో జరిగిన ఒక సంఘటనలో, ఒక వ్యక్తి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మరియు ఆయన దివంగత తల్లి హీరా బెన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఒక వీడియో వైరల్ అయింది.ఈ సంఘటన సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, లేదా తేజస్వి యాదవ్ వేదికపై లేరని స్థానిక కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ నౌషాద్ ఈ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పారని బీపీ నాయక్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ స్త్రీలను గౌరవించే పార్టీ అని, బీజేపీ రాజకీయాలకు స్త్రీ లను ముందు వరసలో పెట్టే పార్టీ అని అన్నారు.ఈ సంఘటనకు రాహుల్ గాంధీని ముడిపెట్టడం సమంజసం కాదని, కాంగ్రెస్ నాయకులు ఆ వ్యక్తిని మందలించారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ మహిళలను గౌరవించే వ్యక్తిగా, సత్యం మరియు అహింసను పాటించే వ్యక్తిగా బీపీ నాయక్ పేర్కొన్నారు.ఓటర్ అధికార యాత్రకు బీహార్ లో భారీ స్పందన లభిస్తోందని,ఈ యాత్ర ఓటు హక్కులను కాపాడటానికి మరియు ఎన్నికల సంఘం (ఈసిఐ)తో కలిసి బిజెపి ఓట్ల చోరీకి పాల్పడుతోందన్న ఆరోపణలను ఎత్తిచూపడానికి జరుగుతోందని ఆయన అన్నారు. ఈ యాత్ర బీహార్ లో 1,300 కిలోమీటర్లు, 25 జిల్లాల్లో సాగి, సెప్టెంబర్ 1న పాట్నాలో ముగుస్తుంది. బిజెపి ఈ సంఘటనను రాజకీయంగా వాడుకుని, రాహుల్ గాంధీ కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని, దిష్టిబొమ్మల నిరసనలు, హింసాత్మక చర్యలు చేస్తోందని బీపీ నాయక్ ఆరోపించారు. బిజెపి నాయకులు ఈ చెత్త రాజకీయాలను విడిచిపెట్టి, నీతీష్‌కుమార్ మరియు బిజెపి ప్రభుత్వం బీహార్ ప్రజల కోసం ఏమి సాధించిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం






(మొదటి పేజీ తరువాయి...)

కీలకపాత్ర పోషించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు.అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘనీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు.ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజకి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి వసంత ని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది గారి సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసి రెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీ అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా డిసిఇఎస్ కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు డిపిఆర్ఓ గౌస్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు





రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షు లు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధా న కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బ య్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుగారు వై.వి జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు, టి ఐ జి ఎల్ ఏ రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మం జుల శారద అరుణకుమారి బాలా జీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు,విజయ,కోమలి,వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కు టుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక స్వామి నిమజ్జనం కార్యక్రమం

**బోనకల్,ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆళ్ళపాడు,గోవిందాపురం ఎల్,బోనకల్ గ్రామాల్లో ఆదివారం భక్తిశ్రద్ధలతో వినాయక స్వామికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి మండల ఎస్సై పొదిలి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన ఎస్సై వెంకన్న మాట్లాడుతూ మండల ప్రజలను వినాయక స్వామి చల్లగా చూడాలని కోరుకున్నామని తెలిపారు,నిమజ్జనం సంధర్బంగా ఎలాంటి గొడవలు జరగకుండా మండల వ్యాప్తంగా నిరంతరం పోలీసు బందోబస్తు,పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. డిజె సౌండ్ సిస్టం లాంటివి ఉపయోగిసస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా జాగ్రత్తలు పాటిస్తూ గణేష్ నిమజ్ఞ కార్యక్రమం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అత్యవసరమైతే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.





# గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి దాసరి

- మహా అన్నదానాన్ని ప్రారంభించిన దాసరి దంపతులు.



**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజా జ్యోతి):** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల 5 రోజుల ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల్లో గల ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో వేల మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని, నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించి,ఎవరికీ ఎటువంటి అపాయం జరగకుండా చూచుకోవాలని అన్నారు. వేలమంది భక్తులు అన్నదానానికి వచ్చినందుకు ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి,అభివృద్ధి విషయంలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ బాబు, శ్రీరామ వెంకటేశ్వర రావు,లోకేష్ రెడ్డి, డీలర్ శ్రీను,అప్పీ రెడ్డి, వందనపు వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు,వర్తక సంఘం నాయకులు,మహిళా భక్తులు,గణపతి కమిటీ సభ్యులు ఉన్నారు.

## మా కాలనీ వద్ద బస్సులు ఆపాలని డిపో మేనేజర్ కి వినతి



**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజా జ్యోతి):** వేంసూరు మండల పరిధిలోని వెన్నచేడు వెంకటాపురం గ్రామంలో గల కేసీఆర్ కాలనీ కు వెళ్ళే ప్రధాన రహదారి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మికి ప్రజా సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు.మేనేజర్ స్పందిస్తూ ఉచిత బస్సు పథకం వచ్చిన తర్వాత, అన్ని బస్సులు ఆపడం సాధ్యం కాదు,కాలనీ ప్రయాణికులకు కావలసిన నిర్ణీత సమయం తెలిపితే ఏవేని రెండు బస్సులను నిలిపేలా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోగ్రామీణ బస్సు అధికారి కిన్నెర ఆనంద్,సీపీఎం మండల కమిటి సభ్యులు,టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,సాధు శరత్ బాబు,కొండ్రు శ్రీను,టి.డబ్ల్యూ. జె.ఎఫ్.నేత గోదా నాగబాబు పాల్గొన్నారు.

## నూతనకల్లులో వినాయక విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

- ప్రారంభించిన మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు..



**తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వరసిద్ధి వినాయక విగ్రహాన్ని గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విగ్రహం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, సరస్వతి దంపతులు హాజరయ్యారు. వారు గణపయ్యకు పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామంలో మహిళలందరూ హాజరై గణపయ్యకు పూజా కార్యక్రమాలు చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని లంబోదరుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు పెద్ద సత్యం, చెరుకూరి గోపాలరావు, చేడే వెంకన్న, విలాసారపు రాములు, గుర్రం రామారావు, నాయుడు చిన్న అప్పారావు, పోలోజు వెంకట నరసయ్య, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప వేదికలు గణేష్ మండపాలు తిలక్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సమాజంలో సౌభ్రాతృత్వాన్ని,సమైక్యతను పెంచే గొప్ప వేదికలు గణేష్ మండపాలని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తిలక్ స్వయంగా పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పండుగలు నిర్వహించుకోవడం వలన మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను చాటి చెప్తున్నాయని ఆయన కొనియాడారు.గణేష్ ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలు మాత్రమే కాదు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం,సమైక్యతను పెంచే గొప్ప వేదికలు అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది అని అన్నారు. అన్నదాన కార్యక్రమాలని నిర్వహించిన గణేష్ మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడపు నాగరాజు, ధనకొండ సత్యనారాయణ, (పండు) మామిడాల మహేష్, చట్టు మురళి,తాళ్లూరి మల్లికార్జున్ , కుమ్మరికుంట్ల వంశీ ,తాళ్లూరి కళ్యాణ్, గంధం కోటేశ్వరరావు,మామిడాల తిరుమల రావు,తాళ్లూరి సత్యనారాయణ, సట్టు మధు,సట్టు రవి, కుమ్మరికుంట్ల గిరి, పిల్లుట్ల శ్రీనివాస్, తాళ్లూరి వెంకన్న, గంధం సాయిరాం, మామిడాల శివసాయి ,ఉప్పల నవీన్, ఉప్పల శరత్,తాళ్లూరి ఉపేందర్, భూక్య ఉపేందర్, గూడెపు దుర్గా మహేష్,నేరెళ్ల కేశవ్ ,వెలిశాల కార్తీక్ ,వెలిశాల వెంకటేష్, పిట్టల చరణ్, మామిడాల వెంకటేష్,గరిడేపల్లి రాజేష్, గుమ్మడి అఖిల్,పవన్ యాదవ్, నున్న సాయి బాబు,బెల్లంకొండ వెంకటేష్,వై ఈశ్వర్, పిల్లుట్ల వెంకన్న, కన్నన్ సర్వన్, బలరాం యాదవ్ ,పిల్లుట్ల సీత, మామిడాల నాగమణి,తాళ్లూరి మణి, తాళ్లూరి ధనలక్ష్మి, గంధం ఝాన్సీ, తాళ్లూరు శైలజ,గంధం లక్ష్మి, జూపల్లి సబిత,జూపెల్లి దివ్య, భూక్య ఉపేంద్ర,వెగ్గళం భారతి, రత్నపురపు మౌనిక, గంధం భవాని, తాళ్లూరి గాయత్రి, తాళ్లూరి రమ్య, మామిడాల తన్వి, తాళ్లూరి సారిక, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ లోని తన నివాసంలో గాజుల రామారావు బజార్ లో తమ ఇంటి వద్ద వినాయకుడు ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే దంపతులు గణనాధునికి పూజలు చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహిస్తున్నారని, గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండి, అభివృద్ధి చెందాలని,రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు చక్కగా పంటలు పండి అభివృద్ధి పథంలో ముందుండాలని, గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరినారు.

## ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజం

- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్.



**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి జె.వి.ఆర్ ఎస్ అండ్ పిసి కార్యాలయంలో యాక్టింగ్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్,సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ హాజరయ్యారు. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని,సింగరేణి సంస్థలో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ చాలా కీలకమని, సెక్యూరిటీ సిబ్బంది అందరూ రక్షణ క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు.సత్తుపల్లిలో విధులు నిర్వహించి జమీదార్ ప్రమోషన్ ల బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళ్తున్న రవీందర్ రెడ్డి,ఆర్.జి 3 ఏరియాకు వెళుతున్న తోట మల్లేష్ లను ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ వారి బృందం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇతర ఏరియా నుండి వచ్చిన దేవదాస్,రాజేశం జమీదార్ లకు స్వాగతం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సురేష్,ఐ.వి రెడ్డి,కనకయ్య,నాయకులు రామచందర్,మురళి, నరేందర్,పొట్టి కిరణ్,షట్రక్ బాబు,మోసిన్ ఇతర ముఖ్య నాయకులు,సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తిరువీధుల కుటుంబానికి అండగా దాసరి మధుబాబు

**సత్తుపల్లి ఆగస్టు31(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన తిరువీధుల నాగేశ్వరరావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు. నిరుపేదల కుటుంబం కావడంతో వారికి అండగా ఉండేందుకు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారికి 50 కేజీల బియ్యం,యూత్ సభ్యులతో అందించారు. నిరుపేదలైన వారికి తోడ్పాటుగా ఉంటుందని, గంగారం గ్రామ ప్రజలందరికీ చేయూతగా ఉంటానని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకొని,సహాయకారిగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు,మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.



# ఆశ్రయ సేవా సొసైటీ సేవలు అభినందనీయం

- ఇరుగు నవీన్ ను అభినందించిన పోలీస్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ వేణు మాధవ్
- రాజకీయ రంగం,సేవా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఇరుగు నవీన్.



**బోనకల్,ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):** ఇందిరా నగర్ కాలనీ లో సంకల్ప స్వచ్ఛంద సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలను తలసేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రులు,రక్త దాతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు,సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాకరీంనగర్ టిఎస్ఆర్టిసి మెడికల్ సూపరిడెంట్ గిరి సింహా రావు హాజరయ్యారు,తలసేమియా చిన్నారుల కొరకు దాదాపు 15సంవత్సరాలుగా వీరు చేస్తున్నటువంటి కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.అదే విధంగా కళాశాల దశ నుండి మిత్రుల సహకారంతో తలసేమియా చిన్నారుల కొరకు ప్రభుత్వ హాస్పిటల్ లో ని గర్భిణీ స్త్రీలకు,రోగుల కొరకు నేటి వరకు నెలనెల రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ , అనేక సేవా కార్యక్రమాలు రోడ్ల మీద నివసించే యాచకులకు,అన్నదానం, దుస్తులు, దుప్పట్లు పంపిణీ వృద్ధాశ్రమాలు మానసిక వికలాంగుల ఆశ్రమాలలో ఉండే వాళ్ళతో తమ వంతుగా తన మిత్రుల సహకారం తో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్న ఆశ్రయ సేవా సొసైటీ అధ్యక్షుడు ఇరుగు నవీన్ ను తన మిత్ర బృందాన్ని అభినందించారు.నవీన్ మాట్లాడుతూ తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించే దిశగా మా ప్రయాణం ఉంటుంది అని,చిన్నారులకు తమ వంతు కృషిగా చేస్తామని ఈ సత్కారం మాలో మరింత బాధ్యతను పెంచింది అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ నారాయణ మూర్తిపోలీస్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ వేణు మాధవ్ బిలీఫ్ హాస్పిటల్ ఎండీ రమాజ్యోతినిర్వాహకులు,పొద్దుటూరి రవి చందర్,పావని,రీచ్ ఫౌండేషన్ వంశీ ,ఆశ్రయ సేవా సొసైటీ సభ్యులు దాసరి గణేష్,ముత్తారపు సందీప్, హాస్పిటల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు అన్న దానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి,మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మం త్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్–1, సాయి ప్రభాత్ నగర్–2, కే బీ ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎస్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన మ హా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.మండపాల నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డిని శా లువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నా యకులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

- బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు.



**తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లిని బీహార్ ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ దుర్భాషలు ఆడిన తీరును ఖండిస్తూ రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసే క్రమంలో తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ చల్ల నాగులు, మండల నాయకుల్ని జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిప్రధాన కార్యదర్శి రాయల రమేష్, పెరిక కిరణ్, జిల్లా నాయకులు సంగీతం సాయి చందు, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, మండల కార్యదర్శి చల్లా నరేష్, మండల నాయకులు బత్తుల బాలకృష్ణ, తదితరులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రాహేలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు

**తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన తెదేపా యువజన నాయకులు కందుల నారాయణ నాయనమ్మ రాహేలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, తదితరులు ఉన్నారు.



## అన్నారుగూడెంలో ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గణేష్ నవరాత్రులు సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం చివరి రోజు కావడంతో ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దగిరి అనిల్, గుమ్మా శ్రీను, పుచ్చకాయల గణేష్, బెజవాడ శివ, రాగం కిట్టు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మామిళ్ళ గూడెంలోని శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా మహా అన్న ప్రసాదం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక మామిళ్ళ గూడెంలోని శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారని కమిటీ సభ్యులు తెలియజేసినారు ఈ సందర్భంగా తోటరామారావు మాట్లాడుతూ ఈ వినాయకుడు నవరాత్రుల సందర్భంగా ఈ డివిజన్లో ఉన్న ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయురారోగ్య ఆయురారోగ్యాలతో ఆ వినాయకుడు చల్లని చూపు ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వాళ్ళు తెలియజేశారు.

## రాజేశ్వరాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి 40 కుటుంబాలు రాజీనామా

- దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిక .



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి,మండలంలో పేదల పెన్నిధి తెలంగాణ రెవిన్యూ,గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్శితులై రాజేశ్వరాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి 40 కుటుంబాలు రాజీనామా చేసి ఈ రోజు,మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్,పార్టీలో,చేరినారు,పార్టీలోకి వస్తున్న వారికి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు,ఆకర్షితులవుతున్నారన్నారుఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన,చెప్పారు.పేదలందరికి,ఇందిరమ్మ,ఇళ్ళు,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,మహిళలకు ఉచిత బస్సు,పేదలకు రెండోదల ఉచిత విద్యుత్,అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు.పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు కాంగ్రెస్ నాయకులునర్సయ్య,బచ్చకూరి,నాగరాజు,నర్సయ్య,నంబూరు రామారావు,షేక్ మస్తాన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాధుల స్థల సాధనకై శాంతియుత మహార్యాలీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం పట్టణంలో సి.యస్.ఐ.ఏడు సంఘాలకు కలిపి ఉన్న పాత సమాధుల తోట స్థలం పూర్తిగా నిండి పోయి ఒకే సమాధిలో 2 , 3 కలిపి సమాధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని , ఈ నేపథ్యంలో ది.రైట్ రెవ.వాడపల్లి ప్రసాదరావు తండ్రి ఆధ్వర్యంలో సుమారు 5 ఎకరముల భూమిని కొత్తగుడెం అల్లీపురం గ్రామ పరిధిలో కొనుగోలు చేయడం జరిగింది . అయితే కొన్ని అనివార్య కారణాల వలన చుట్టూ ప్రహరీ గోడ నిర్మించలేకపోయారని అన్నారు .ప్రస్తుత బిషప్ ది.రైట్ రెవ.డా కె.పద్మారావు తండ్రి నాలుగు సంవత్సరముల క్రితం శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు . కొంతమంది దుర్మార్గులు ఆ శిలాఫలకాన్ని



ఎత్తుకు పోయారు .ఇప్పుడు ఉన్న పరిస్థితులల్లో కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తూ ,గుడిసెలు కట్టుకుని అక్రమ నివాసం ఉంటూ , అక్రమ కరెంటు ఏర్పరుచుకున్నారు . ఈ పరిస్థితిని గమనించి మన సంఘ పెద్దలు బిషప్ తండ్రి ని , జిల్లా కలెక్టర్ ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు లను కలిసి సమస్యను తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి ఆ స్థలాన్ని తిరిగి పొందేలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఒక్క గజం భూమిని కూడా వదిలేదు లేదని" మన బిషప్ మంచి స్ఫూర్తితో ప్రత్యేక కమిటి ఏర్పాటుచేసి మా స్థలని మాకు ఇప్పించాలని కోరుతూ చర్చి కంపౌండ్ సి.యస్.ఐ.సెయింట్ మేరీస్ చర్చ్ నుండి జెడ్ పి సెంటర్ వరకు శాంతియుతంగా మహా ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజిలిన్ , మాజీ కౌన్సిలర్ దొడ్డ అశోక్ , విజయ్ పాల్ , జోసెఫ్ రామారావు , పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ వి.విశ్వం , ఖమ్మం గ్రూప్ చైర్మన్ ఏ రమేష్, కందుల డేవిడ్ విడిఐ జయరాజ్ , శేఖర్ బాబు , రామారావు ,సంజీవరావు ,పిల్లి దాస్ , కనక రాజు , అనాలి బుడిగె పాల్ , ఆర్ వి జార్జ్ ,రెవ.చిట్రాజ్ ,రెవ.శ్రీనివాస్ పాల్ రెవ.ఏసుబాబు మరియు సెక్రటరీ ట్రెజరర్ , కమిటీ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ సందేశం వీక్షించిన బిజెపి నాయకులు



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని వివిధ బూతులలో ఈ ప్రోగ్రాం నితిలకించడం జరిగింది. భారతదేశంలోని నరేంద్ర మోడీ సందేశం కొరకు ఉదయం 11 గంటలకు ఈ ప్రోగ్రాం కి మంచి స్పందన రావడం జరిగిందని పాగర్తి సుధాకర్ అన్నారు.ఈ ప్రోగ్రాం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వీక్షించారు.

## వివక్ష,అణచివేత రూపుమాపేందుకే మా పోరాటాలు

- స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోమపోగు శ్యామ్ సుందర్



**బోనకల్,ఆగస్టు 31,(ప్రజాజ్యోతి ):** వివక్ష, అణచివేతలను సమూలంగా రూపుమాపేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని మధిర నియోజకవర్గ స్వేరో అధ్యక్షులు సోమపోగు శ్యామ్ స్వేరో అభిప్రాయపడ్డారు,మండల కేంద్రంలో మధిర నియోజకవర్గం స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్న కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా చేస్తానని చెబుతున్నారు. ఈ రెండేళ్ల పాలనలో ఎంతమంది మహిళలను కోటీశ్వరులుగా చేశారు. అందులో ఎస్సీ, ఎస్టీ బీసీలు ఎంతమందిప్రభుత్వం ఇస్తున్న కాంట్రాక్టర్లు ఎంతమంది బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించారన్నారు,ప్రస్తుతం గురుకులాలో ఉన్న కాంట్రాక్ట్ పద్ధతిని తీసేస్తూపెద్ద పెద్ద ఆధిపత్య వర్గాలకే కాంట్రాక్టులు ఒప్పుచెప్పటము ఇది సామాజిక న్యాయం అవుతుందా అని ప్రశ్నించారు,మీరు చెబుతున్న పేదల పొట్ట కొడుతూ బడా బాబులకు ఒప్పుజెప్పటం సామాజిక న్యాయం అవుతుందా అని అన్నారు,ఇండియా కూటమి నుండి ఉపరాష్ట్రపతిగా రెడ్డి సామాజిక వర్గం నుండి ప్రపోజ్ చేశారు, బీసీ ఎస్సీ ఎస్టీ నుండి లేరా అని ప్రశ్నించారు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆచరించడం లేదని ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని కులగణన సిద్ధాంతం చెబుతుంది..అలాంటప్పుడు తెలంగాణలో మెజార్టీ ప్రజలైన బహుజనులకు బీసీ ఎస్సీ ఎస్టీలకు మెజార్టీగా కేబినెట్ మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.3 ) తెలంగాణలో కార్పొరేషన్ చైర్మన్ పదవులలో మెజార్టీగా రెడ్డి సామాజిక వర్గం నుండే ఉన్నారు.. బీసీ ఎస్సీ ఎస్టీలకు వాటా ఎక్కడ? చెప్పేది ఒకటి, ఆచరించేది ఒకటన్నారు,బీసీ ఎస్సీ ఎస్టీలు చదువుకునే ప్రభుత్వ విద్యా వ్యవస్థకు కేవలం 7 నుంచి 8 శాతం బడ్జెట్ కేటాయించి తీవ్ర అన్యాయం చేస్తున్నారని కార్పొరేట్ విద్యావ్యవస్థ పై ప్రభుత్వ నియంత్రణ లేకుండా, పెంచి పోషిస్తున్నారన్నారు,కాంగ్రెస్ పార్టీ చెబుతున్న భారత రాజ్యాంగ న్యాయ సూత్రాలను ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలన్నారు,ప్రభుత్వ వైద్య వ్యవస్థకు నాలుగు శాతం బడ్జెట్ కేటాయించి బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు,42 శాతం బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో చట్టం చేసి,9వ షెడ్యూల్ ద్వారా రక్షణ కల్పించడం కోసం నిరంతర పోరాటం చేయకుండా, బీసీ వాదంతో బిసి ప్రజలను మభ్యపెడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కన్నెపోగు రాజేష్ స్వేరో,ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ ఈసీ మెంబర్ మోదుగు శివాజీ స్వేరో,మండల స్వేరో నాయకులు కొమ్ము రవి స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన వారి కుటుంబలకు పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం,నేలకొండపల్లి మండలంలోని గ్రామాలలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబలకు పొంగులేటి ఆర్థిక సహాయం పది వేల రూపాయలను తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం,లో ఇటీవల మరణించిన నలుగురి కుటుంబాలకి ఆర్థిక సహాయం అందచేశారు ఈ కార్యక్రమం మండలం నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రుక్మిణమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు





**తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి రుక్మిణమ్మ (55)ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు ఇస్నపల్లి బాబురావును ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పేరసాని నరసింహారావు, ఇస్నపల్లి శ్రీనివాస్, గొడ్ల శ్రీనివాస్, గొడ్ల ప్రభాకర్, వెంకట రత్నం, మోషే తదితరులు ఉన్నారు.

## కమ్యూనిస్టు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సీతారం ఏచూరి దిక్సూచి లాంటివాడు

- స్టడీ సర్కిల్లో పొన్నం వెంకటేశ్వరరావు





**బోనకల్, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన స్టడీ సర్కిల్లో పార్టీ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు సీతారాం ఏచూరి సంస్మరణం,గణపతి నవరాత్రి ఉత్సవాల సంబంధించిన పాఠాన్ని బోధించారు.పొన్నం వెంకటేశ్వరరావు మాట్లా డుతూ భారతదేశంలోని ప్రతి కమ్యూనిస్టు హృదయాలలో నిలిచిన మేధావి, తత్వవేత్త,ఉద్యమాల కెరటం,కమ్యూనిస్టు సమాజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దిక్సూచి లాంటివాడు సీతారాం ఏచూరి అని అన్నారు,ఆయన మన నుంచి భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలు ప్రతి కమ్యూనిస్టుకి మార్గదర్శకాలని,జాతీయ కార్యదర్శిగా ఉంటూ సెప్టెంబర్ 12 2024న మరణించారని ఏచూరి చేసిన ఉద్యమాల గురించి వివరించారు.గణపతి బప్పా మోరియా అనే పేరు గణపతికి ఎలా వచ్చిందో తెలియజేశారు.ఈ స్టడీ సర్కిల్లో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కిలారు సురేష్,జిల్లా రాజకీయ విద్య విభాగం నాయకులు పల్లా కొండలరావు,మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత,ల్గుగులోతు నరేష్, కూచిపూడి మురళి,పిల్లలమర్రి వెంకట అప్పారావు పార్టీ నాయకులు చలమల హరికిషన్ రావు,బొప్పాల రమేష్, బూర్గుల అప్పచారి,గండు సైదులు,చేపూరి వెంకటేశ్వర్లు,బోయినపల్లి వీరబాబు,బోయినపల్లి పున్నయ్య, కుక్కల కోటేశ్వరరావు,ఎస్.కె షీలార్, ఉప్పర శ్రీను,ఏసుపోగు బాబు,పెద్దప్రోలు కోటేశ్వరరావు,పెద్దప్రోలు రామారావు, బిల్లా విశ్వనాథం,కోటపర్తి నాగేశ్వరరావు,చెరుకుపల్లి బాబు,వై కృష్ణ హాజరయ్యారు.